# పాట వెనుక ఫ్లాష్

డా॥ వేదగిరి రాంబాబు



# పాట వెనుక ఫ్లాష్

## డా॥ వేదగిరి రాంబాబు


శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్
బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్.ఐ.జి-1
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044.
సెల్: 9391343916
www.telugukathanika.com
e-mail:vedagiri_rambabu@yahoo.com

**PATA VENUKA FLASH**

by **Dr. Vedagiri rambabu**

With the writer

| | | |
|---|---|---|
| First Edition | : | **October 2012** |
| Cover Design | : | **Bali** |
| Price | : | Rs. 50/- |
| DTP | : | **Manu Graphics**<br>1-8-185/2, Chikkadpally<br>Hyderabad - 500 020<br>Ph: 040-27633574 |
| Printed at | : | **Venu Graphics**<br>Nallakunta<br>Hyderabad |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad |
| Copies available at | : | **All branches of Visalandhra**<br>**Navodaya Book distributers**<br>Opp. Aaryasamaj, Koti, Hyderabad<br>**Navayuga Book House**<br>Koti, Hyderabad<br>**Sri Vedagiri Communications** |

# అంకితం

ప్రముఖ రచయిత, నాకు గురువు, ఆత్మీయుడు

**యర్రంశెట్టి శాయిగారికి**

ప్రేమతో నా జీవిత ప్రథమ భాగంలోని

చిరుజ్ఞాపకాల సమాహారాన్ని

ప్రేమతో అంకితం చేస్తున్నాను.

**-వేదగిరి రాంబాబు**

14-10-2012

# ముందుమాట

**ఒ**క సందర్భంలో పాటలతో ఫ్లాష్‌బాక్‌లని అందంగా చెప్పవచ్చు అన్న యర్రంశెట్టి శాయిగారి మాటే ఈ సిరీస్ రాయడానికి స్ఫూర్తి. అందుకే ఈ చిరు పొత్తాన్ని వారికే అంకితం చేస్తున్నాను. పెద్ద మనసుతో స్వీకరిస్తున్నందుకు కృతజ్ఞతలు.

తల్లిదండ్రుల వెనుక జీవితం ఓ పాటలా సాగుతుంది. అందుకే కొన్ని పాటలు వినగానే గుర్తుకొచ్చే ఆనాటి కొన్ని సంఘటనల్ని ఆంధ్రప్రభ దినపత్రికలో వరుసగా రాశాను. మిత్రుడు విజయ్‌బాబు అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞుణ్ణి. అలాగే పాట వేయించి మరీ ఈ సిరీస్‌ని ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ప్రసారం చేయించిన ఆకాశవాణి సంచాలకులు మంగళగిరి ఆదిత్య ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు.

ఇది ఒక విధంగా నా జీవిత చరిత్రలోని మొదటి ఘట్టం. గతంలోకి తొంగిచూస్తూ కొన్ని విషయాల్ని చర్చించడానికి ప్రయత్నించాను. ఈ ప్రయోగంలో ఎంతవరకు విజయవంతమయ్యానో చదివి మీరే చెప్పాలి.

పాట తర్వాత మాట... ఆ ఫ్లాష్‌బాక్‌లనీ అన్ని పరిస్థితులూ అనుకూలిస్తే మీతో పంచుకోవాలని ఆశ. ఆ ఆశ నెరవేరుతుందని ఆశిస్తూ మీ దగ్గర శలవు తీసుకుంటున్నాను.

మీ

**వేదగిరి రాంబాబు**

14.10.2012

# 'ఎంత దూరము...'

**'అ**ది ఎంత దూరము...' 'ఏకవీర'లోని ఈ పాట ఎప్పుడు విన్నా అంతకు ముందు రోజుల్లోకే మనసు పోతుంది. దూరం కి.మీ.లలో భౌతికంగా కొలుస్తాం. కాని, మానసికంగా కలిగే దూరాన్ని ఎలా కొలవగలం? దూరంలా కన్పించిన కొందరు దగ్గరిగా, కొంత మంది దగ్గరవాళ్ళు దూరంగా ఉన్నట్లనిపిస్తుంది. ఎవరు ఎప్పుడు దూరమౌతారో ఎవరం చెప్పలేము. పెనుగొండలో 6వ తరగతి చదువుతున్న రోజుల్లో ఎవరో గుర్తులేదు. పెద్దవాళ్ళు వాళ్ళింట్లో పెళ్ళికి పి.బి. శ్రీనివాస్, జానకిల పాటల కార్యక్రమాన్ని పెట్టారు.

ఆ పెళ్ళికి, ఆ ఇంటికి సంబంధం లేకపోయినా వాళ్ళిద్దరూ పబ్లిక్ ఫిగర్స్ కావడంతో ఎంతో మంది జనం అక్కడకు చేరారు. వాళ్ళల్లో నేనూ ఒకడ్ని. తెల్లటి కుచ్చు టోపీతో జానకి గారితో కలిసి పాడుతున్న పి.బి. శ్రీనివాస్‌గారి రూపం నా మనస్సులో ముద్రించుకుపోయింది. అలా జనం మధ్య వెనక నిలబడే ఆయన, జానకిగారు కలసి, విడివిడిగాను పాడిన పాటలన్నీ విన్నాను. నా మనస్సుకి చాలా దగ్గరయ్యారు. శ్రీనివాస్‌గారు ఆయనకి నేను తెలియదు. నాకు మాత్రం అంతవరకు ఆయన గొంతే విన్నా మొదటిసారి చూడగానే ఎంతో దగ్గరనే భావన కల్గింది. కార్యక్రమం అయిపోయిన తర్వాత ఆయనను అభినందిస్తూ చుట్టివేసిన వాళ్ళు ఎందరో వాళ్ళల్లో నేనూ ఉన్నాను.

ఆయన కనీసం నా వంక చూడను కూడా చూడలేదు. నాకు బాధ అన్పించలేదు. నాకు ఆయన తెలుసుగాని, నేను ఆయనకు తెలియదు. తెలియడానికి అవకాశం లేని వయస్సు. వయస్సుతోపాటే పరిచయాలూ పెరుగుతాయి. పరిచయాలు మన తెలివితేటలు మనకి ఓ గుర్తింపు తెస్తాయి. అప్పుడు సమాజంలోని వాళ్ళు మనల్ని గుర్తిస్తారని తెలయని వయస్సు.

ఆతర్వాత హైదరాబాద్‌లో పి.బి. శ్రీనివాస్‌గారితో పరిచయమైంది. ఏ ముహూర్తాన ఆ పరిచయం కల్గిందోగాని రోజు రోజుకీ పెరగసాగింది. అప్పట్లో

సిటీ కేబుల్‌కి 'తెలుగు వెలుగులు' అని 39 ఎపిసోడ్స్ చేసాను. వాటిలో ఒక ఎపిసోడ్ శ్రీనివాస్‌గారిమీద చేశాను. బర్కత్‌పురాలో వాళ్ళ అక్కయ్యగారింట్లో ఆయన మీద డాక్యుమెంటరీని షూట్ చేశాను. అక్కా తమ్ముళ్ళ అనుబంధాన్ని చూడాలంటే వాళ్ళిద్దర్నే చూడాలి. కుటుంబ విషయాలే కాకుండా సంగీత, సాహిత్య విషయాల్ని చాలా చక్కగా  చర్చించుకుంటూ విశ్లేషించుకుంటూ ఉండేవారు. శ్రీనివాస్‌గారు హైదరాబాద్ రాగానే ఫోన్ చేసే పేర్లలో నాది ఒకటి. అందుకని ఆ రోజు షూటింగ్ వాళ్ళ అక్కయ్యగారింట్లోనే చేశాం. చివర్లో వాళ్ళ మనవణ్ణి కేకేశాడు. చిన్నపిల్లవాడు చ్చిరపిడుగు. వీడు ఎంత గొప్ప నటుడో మీకు తెలుసా? డైలాగులు కూడా బ్యూటిఫుల్‌గా చెప్తాడు' అంటూ ఆ కుర్రాణ్ని దగ్గరకు తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుని 'మా ఇద్దర్నీ ఓ షాట్ తీయండి' అన్నారు.

అలా తాతా మనవళ్ళ షాట్ తీసి డాక్యుమెంటరీలో కలపడం జరిగింది. ఆ కుర్రవాడు ఆనందవర్ధన్. తర్వాత ఎన్నో సినిమాల్లో కూడా నటించాడు. అది వేరే విషయం. అలా శ్రీనివాస్‌గారు దగ్గరయ్యారు. ఎప్పుడూ హైదరాబాద్ వచ్చినా మినర్వాలో కలుసుకొని పిచ్చాపాటి మాట్లాడుకోవడం పరిపాటి అయ్యింది. కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సినిమాలకి పాటలు పాడినా సినిమాల మీద ఆయన ఉత్సాహమేమీ తగ్గలేదు. కలసినప్పుడల్లా మనం 'సెకండ్‌షోకి వెళ్దామా' అనేవారు. నాకు చిన్నప్పట్లో సినిమాలు చూడటం ఎంత ఇష్టంగా ఉండేదో, పెద్దయిన తర్వాత అంతగా తగ్గిపోయిది. అలా దగ్గర... దూరం అయ్యింది. అయినా ఒకటి రెండు సినిమాలు శ్రీనివాస్‌గారితో గడపటానికి వెళ్ళాను. చెన్నై వెళ్ళినా ఉడ్‌లాండ్స్ డ్రైవిన్‌లో కలిసి మాట్లాడుకునే వాళ్ళం. అనుకోకుండా నా ఫోన్ నెంబర్ మారింది. మారిన నెంబర్ని అందరికీ చెప్పడానికి కొంచెం బద్ధకించాను. మళ్ళా మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం. ఆయన వచ్చి వెళ్ళిన తర్వాత ఏ మిత్రులో చెప్పటమో, పేపర్లలో ఐటమ్స్ చూసో ఆయన హైదరాబాద్ వచ్చి వెళ్ళారని తెలిసేది. ఈ విషయం ఈ 'కాలమ్'లో ఎందుకు చెబుతున్నానంటే ఎవరైనా దూరమైతే వాళ్ళల్లో విభేదాలే రానక్కరలేదు. ఎవరితో పరిచయం ఎప్పుడు అవుతుందో, ఎంతకాలం ఉంటుందో చెప్పలేం. జీవితాన్ని రైలు ప్రయాణంతో పోల్చడం ఎంతో సరైంది. రైలు ప్రయాణం చేసేటప్పుడు ఎవరెవరో ఎక్కుతుంటారు. దిగుతుంటారు. అలాగే జీవితంలోనూ ఎవరెవరో కలుస్తుంటారు.

దూరమౌతుంటారు. కొందరు భౌతికంగానే దూరమౌతారు. కొందరు మానసికంగా దూరమౌతారు. ఈ దూరం అనేమాట ఎంతో విచిత్రంగా అన్పిస్తుంది.

చిన్నప్పుడు అమ్మా, నాన్నగారూ లేకపోతే బాబోయ్ అన్పిస్తుంది. తర్వాత వాల్ళు దూరమైనా మామూలుగానే బతుకేస్తుంటాం. ఆ తర్వాత భార్యా, భర్తా (అన్యోన్య దాంపత్యం) ఇద్దరిలో ఏ ఒక్కరు దూరమైనా రెండోవాళ్ళు కొంతకాలమ్ బాధపడతారు గాని ఆ దూరాన్ని భరిస్తారు. అంతా వాళ్ళే అనుకున్న పిల్లలూ దూరమైనా బ్రతుకుతున్నాం. ఇక పరిచితులు, బంధువులు, మిత్రులు దూరమైతే భరించలేని పరిస్థితి ఉండదుగా. 'మంచి, చెడు మారేదే మనదన్నది మాసేదే' అని ఆచార్య ఆత్రేయ ఏనాడో అన్నారు. ఇవాళ అపరిచితులు, రేపటి పరిచితులు కావచ్చు. ఎల్లుండి ఆత్మీయులు కావచ్చు. ఆ తర్వాత ఏమీ కాకపోవచ్చు. అన్నింటినీ తట్టుకుని ముందడుగు వేయడమేనేమో జీవితం అంటే!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2155**

*** * ***

**Read other books of Dr. Vedagiri Rambabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Vedagiri+Rambabu&id=814**